

ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన బస్ షెల్టర్

## ఉపయోగంలోకి బోరబండ బస్ షెల్టర్

● ఒకవైపు దుకాణం ● మరొకవైపు ప్రయాణికులకు సౌకర్యం



బోరబండ బస్టాపు షెల్టర్‌లో ఏర్పాటు చేసిన దుకాణాన్ని సందర్శించిన కూకట్‌పల్లి డిపో ఫోర్మెన్ సీతారాం

బోరబండ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): బోరబండ బస్టాపులో నిర్మించిన షెల్టరు ఐదేళ్ల తర్వాత ఎట్టకేలకు ఉపయోగంలోకి వచ్చింది. ఈ బస్టాపులో నిత్యం వేలాది మంది ఎండకు ఎండుతూ, వానలకు తడుస్తూ అవస్థ పడేవారు. ఆర్టీసీ అధికారుల విజ్ఞప్తి మేరకు జీహెచ్ఎంసీ సూచనల ప్రకారం యూనియాడ్స్ అనే సంస్థ బోరబండ బస్టాపులో ఐదేళ్ల క్రితం ఏసీ షెల్టరును నిర్మించింది. అప్పటి నుంచి 'ఆకారపుష్టి-నైవేద్య నష్టి' అన్నట్లు ఈ షెల్టరు నిరుపయోగంగా ఉండేది. హఠాత్తుగా ఏం జరిగిందో కానీ రెండురోజుల క్రితం షెల్టర్‌కు ఒకవైపు షట్టర్ ఏర్పాటుచేసి దుకాణానికి అనువుగా మార్చారు. స్థానికుడైన ఎల్.వెంకటేష్ అనేవ్యక్తి టీ-బిస్కెట్, తాగునీరు, శీతల పానీయాలు విక్రయించే దుకాణం పెట్టుకున్నాడు. షెల్టర్‌కు రెండోవైపు ప్రయాణికులు బస్సులకోసం వేచిఉండేందుకు అనువుగా మార్చారు. దుకాణాన్ని నడిపే వ్యక్తి షెల్టరు నిర్వహణ బాధ్యతను చూసుకోవాల్సి ఉంటుందని ఆర్టీసీ కూకట్‌పల్లి డిపోఫోర్మెన్ సీతారాం తెలిపారు. ఇన్నాళ్లు షెల్టర్ నిర్వహణ బాధ్యత చేపట్టేవారు ముందుకు రాకపోవడంతో ఉపయోగించలేదని చెప్పారు. షెల్టర్ నిర్మించిన యూనియాడ్స్ సంస్థకు దుకాణం ఏర్పాటుచేసే వెసులుబాటు ఉందని, అంతా నిబంధనల మేరకే జరిగిందని ఆయన వెల్లడించారు. షెల్టర్ తాళాలను రోజూ ఉదయం తెరవడం, శుభ్రం చేయడంతో పాటు రాత్రి వేళలో తాళాలు వేసే బాధ్యతను తనకు అప్పగించారని దుకాణదారుడు చెప్పారు. దుకాణ నిర్వహణకు సంబంధించి యూనియాడ్స్ సంస్థ నుంచి తనకు అనుమతి లభించిందని ఆయన తెలిపారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

### శకుంతలాదేవికి నివాళులర్పించిన ఎమ్మెల్యే తలసాని



నివాళులర్పిస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బంజారాహిల్స్ మార్చి 6 (ఆంధ్రజ్యోతి): వ్యాపార వేత్త, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తపల్లి మధుసుదన్‌రావు మాతృమూర్తి, శతాధిక వృద్ధురాలు శకుంతలాదేవి(100)గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అమీర్‌పేట రిలయన్స్ వీధిలోని వీరి నివాసానికి వెళ్లి శకుంతలాదేవి పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొత్తపల్లి మధుసుదన్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, గోపిలాల్ చౌహాన్, కూతురు నర్సింహ, కుల్వంత్ సింగ్, టిల్లుబాయ్, కట్టా బలరాం తదితరులు పాల్గొన్నారు.



వైద్య ఖర్చుల కోసం ఇద్దరు యువకులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌ఓసీలను అందజేస్తున్న సీనియర్ కాంగ్రెస్ నేత మహేందర్‌బాబు

## శస్త్రచికిత్సల కోసం ఆర్థిక సహాయం

ఖైరతాబాద్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్సలు అవసరమైన ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన ఇద్దరు యువకులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.3 లక్షల ఎల్‌ఓసీ పత్రాలు అందాయి. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్‌ఓసీలను ఖైరతాబాద్ సీనియర్ కాంగ్రెస్ నేత మహేందర్‌బాబు గురువారం అందజేశారు.

## ప్రశాంతంగా ఇంటర్ రెండో సంవత్సరం పరీక్ష

పంజాగుట్ట, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సీసీ కెమెరాల నిఘాలో పకడ్బందీగా, ప్రశాంతంగా జరుగుతున్నాయి. గురువారం రెండో సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులను పూర్తిగా తనిఖీ చేసిన తరువాతనే, ఐదు నిమిషాల లోపు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను కూడా లోపలికి అనుమతించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పంజాగుట్ట, మధురానగర్ పీఎస్ పరిధిలో 12 పరీక్షా కేంద్రాలు ఉన్నాయి.




వెంగళరావునగర్ చౌరస్తా వద్ద చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీ యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి.

## చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలి

పంజాగుట్ట, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి రహదారుల పక్కన చలివేంద్రాలను ఏర్పాటు చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పీవీ.రవి శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం సొంతఖర్చులతో కాలనీవాసులు, కాలనీ యూత్ అసోసియేషన్ సహకారంతో వెంగళరావునగర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నాగేశ్వర్ రావు, బాలాజీ, అశోక్, కుటుంబరావు, సారంగారావు, పాపారావు, యూత్ అసోసియేషన్ సభ్యులు నాగరాజు, నాళం రాజు, మారగాని రవి కిరణ్, భరత్, మోజెస్, మాచర్ల పీటర్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

# రోగి లేకుండానే సైరన్!

- కుక్కలు, రక్త నమూనాలను తరలించేందుకూ అంబులెన్స్‌ల మోత
- ట్రాఫిక్ నిబంధనలను పాటించని డ్రైవర్లు
- పశ్చిమ మండలంలో స్పెషల్ డ్రైవ్‌తో వెలుగులోకి వాస్తవాలు



అంబులెన్స్‌ను తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

"ఉదయం ఆఫీసు, కళాశాలల సమయం కావడంతో జూబ్లీహిల్స్ చెక్‌పోస్టులో వాహనాల రద్దీ తీవ్రంగా ఉంది. ఇంతలో బంజారాహిల్స్ నుంచి మాదాపూర్ వైపు వెళుతున్న ఓ అంబులెన్స్ సైరన్ మోగిస్తూ చెక్‌పోస్టుకు చేరుకుంది. వాహనాలు కిక్కిరిసి పోయి ఉన్నప్పటికీ ట్రాఫిక్ పోలీసులు అంబులెన్స్‌కు దారిచ్చేలా చేశారు. అయితే అంబులెన్స్‌లో డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ కనిపించాడు. అనుమానం వచ్చి అంబులెన్స్ ఆపి చూడగా అసలు అందులో రోగులు ఎవరూ లేరు. కనీసం అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి కోసమూ వెళ్లడం లేదు. డ్రైవర్ తన వ్యక్తిగత పనినిమిత్తం సైరన్ వేసి నడుపుతున్నట్టు తేలింది. వెంటనే పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి హెచ్చరించి, వదిలేశారు."

*"పంజాగుట్ట చౌరస్తాలో ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న సమయం అది. ఓ ప్రైవేటు సంస్థకు చెందిన అంబులెన్స్ ఆ దారిలో వచ్చింది. పోలీసులు ఆపి పరిశీలించగా అంబులెన్స్‌లో శునకాలు కనిపించాయి. డ్రైవర్‌ను ప్రశ్నించగా హిమాయత్‌నగర్ కుక్కల ఆస్పత్రి నుంచి శునకాలను కుటుంబ నియంత్రణ నిమిత్తం మియాపూర్‌కు తీసుకువెళుతున్నట్టు చెప్పారు. ఇందుకోసం సైరన్ వేయాల్సిన అవసరం లేదు కదా అని పోలీసులు ప్రశ్నించగా బిత్తర మొహం పెట్టాడు..."*

బంజారాహిల్స్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులను ఆస్పత్రికి చేరవేసేందుకు అంబులెన్స్‌లు సైరన్‌లు ఉపయోగిస్తుంటాయి. ఈ సైరన్ వినగానే వాహనచోదకులు సైతం మానవతా దృక్పథంతో అంబులెన్స్‌లకు దారిస్తుంటారు. కానీ కొంత మంది అంబులెన్స్ యజమానులు, డ్రైవర్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. అంబులెన్స్‌లో రోగి లేకున్నా సరే సైరన్ వేసుకొని తమ స్వప్రయోజనాల కోసం ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకునేందుకు ట్రాఫిక్ పోలీసులు సమాయత్తమయ్యారు. సీపీ సీవీ ఆనంద్ నేతృత్వంలో స్పెషల్ డ్రైవ్‌లు చేపడుతున్నారు. ముఖ్యంగా నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై కేసులు పెట్టే దిశగా అడుగులు వేస్తున్నారు.

### ట్రాఫిక్ ఉన్నా వారికి పట్టదు..

నగరంలో జూబ్లీహిల్స్, పంజాగుట్ట, కేబీఆర్ పార్కు చౌరస్తాల్లో నిత్యం ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉంటుంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో వాహనదారులు గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రయాసపడాల్సిన పరిస్థితి ఉంటుంది. అయితే ఇలాంటి సమయాల్లో కూడా అంబులెన్స్ డ్రైవర్‌లు సైరన్‌లు వేసుకొని వెళుతుండటం విస్మయానికి గురిచేసే అంశం. వీరి చర్యల కారణంగా నిజంగా అవసరాల్లో ఉన్నవారు వెళుతున్న అంబులెన్స్‌లు ఇబ్బంది పడే పరిస్థితి ఉత్పన్నమవుతాయని పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంత ట్రాఫిక్ సమయంలోనూ అంబులెన్స్ కోసం ప్రత్యేకంగా దారివ్వడం అవసరమైతే సిగ్నల్స్ కూడా ఆపేయడం వంటి వాటిని పోలీసులు అమలు చేస్తుంటారు. రద్దీ సమయంలో ఒక్కసారి అంబులెన్స్‌కు దారిస్తే దాని ప్రభావం జంక్షన్‌ల మీద కొన్ని నిమిషాల కొద్ది ఉంటుంది. ఈ ఇబ్బందులను అధిగమించేందుకు ట్రాఫిక్ పోలీసులు అధిక సమయం శ్రమించాల్సిన పరిస్థితి నెలకొంటుంది. అయితే కొంతమంది అంబులెన్స్ డ్రైవర్‌లు ఇష్టం వచ్చినట్టు సైరన్‌లు వేసుకొని వెళుతున్నట్టు గతంలో అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ నిజంగా అవసరాల్లో ఉండే వారికి ఇబ్బంది ఏర్పడే ప్రమాదం ఉందని పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించారు. కానీ పరిస్థితి చేయి దాటిపోతుండటంతో పశ్చిమ మండలం పోలీసులు అంబులెన్స్‌లపై దృష్టి సారించడంతో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

### చిన్న వాటికే సైరన్లు..

అత్యవసర పరిస్థితులు లేకున్నా సైరన్ వేసి అంబులెన్స్‌లు నడపటం డ్రైవర్లు అలవాటుగా మార్చుకున్నారు. యజమానులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. నగరంలోని చాలా ప్రైవేటు ఆస్పత్రులకు ఓ సంస్థ అంబులెన్స్ సేవలను అందిస్తుంది. అయితే ఈ వాహనాలను నడిపే డ్రైవర్లు ఇష్టానుసారంగా సైరన్ వేసుకొని తిరుగుతున్నట్టు తేలింది. ఓ ఆస్పత్రి నుంచి, రోగుల వద్ద నుంచి రక్త నమూనాలు సేకరించి వాటిని ల్యాబ్‌కు పంపించేందుకు ఓ అంబులెన్స్ డ్రైవర్ సైరన్ వేసుకొని వెళుతుండగా కేబీఆర్ పార్కు వద్ద పోలీసులు గుర్తించారు. రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం అయిన వ్యక్తిని నిమ్స్‌కు తీసుకొచ్చారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పారు. రోగి బంధువులు ప్రైవేటు ఆస్పత్రికి మారుస్తామని చెప్పారు. ఈ రోగిని తరలించేందుకు కూడా డ్రైవర్ సైరన్ వాడటాన్ని పోలీసులు తప్పు పట్టారు. పశ్చిమ మండలం పరిధిలో ఈనెల 2వ తేదీన 76, 3వ తేదీన 62, 4న 54 అంబులెన్స్‌లు పోలీసులకు పట్టుబడ్డాయి. వాటిపై కేసులు నమోదు చేయడంతోపాటు పోలీసులు డ్రైవర్లు, యజమానులకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపిస్తున్నారు.

### నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలే..



ట్రాఫిక్ నిబంధనలను పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నాం. అవసరం లేకున్నా సైరన్‌లతో తిరిగే వాహనాల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. డ్రైవర్‌లు, యాజమాన్యాలతో మాట్లాడి భవిష్యత్‌లో ఇలాంటి తప్పు దొర్లకుండా ఉండేలా హెచ్చరికలు జారీచేస్తున్నాం. చిన్నచిన్న కారణాలతో డ్రైవర్లు సైరన్‌లు మోగిస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. రాంగ్ సైడ్ డ్రైవింగ్‌తో పాటు ఫ్రీ లెఫ్ట్‌కు ఇబ్బంది కలిగించే వారిపై కూడా దృష్టిసారించాం. పశ్చిమ మండలంలో అన్ని జంక్షన్‌లలో స్పెషల్ డ్రైవ్‌లు నిత్యం కొనసాగుతాయి.

- కట్టా హరిప్రసాద్, పశ్చిమ మండలం ట్రాఫిక్ ఏసీపీ

## ఎస్వీ రామారావుకు పెండ్యాల స్మారక పురస్కారం



ఎస్వీ రామారావు దంపతులను సత్కరిస్తున్న అతిథులు

రవీంద్రభారతి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): సినీ విజ్ఞాన విశారదగా పేరొందిన ఎస్వీ రామారావు సాహిత్య సేవ ఎనలేనిదని వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో శోభా ఇంటర్నేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో స్వరచక్రవర్తి పెండ్యాల జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త ఎస్వీ రామారావుకు పెండ్యాల స్మారక పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్వీ రామారావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా సినీ దర్శకుడు మాధవపెద్ది సురేష్, వంశీ రామరాజు, లంక లక్ష్మీనారాయణ, కళ్యాణి, సరోజ, శ్యామల శ్రీకాంత్, నాగేశ్వరరావు, బాలకామేశ్వరరావు, శోభారాణి తదితరులు పాల్గొని ఎస్వీ రామరావు దంపతులను సన్మానించారు.

## వర్గీకరణ చట్టబద్ధతను అడ్డుకుంటున్న మంద కృష్ణ

● ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి



సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

బర్కత్‌పుర, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): నేతకానీల భుజంపై తూపాకీ పెట్టి మాదిగలను మందకృష్ణ మాదిగ కాలుస్తున్నాడని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి ఆరోపించారు. బీజేపీకి ఇచ్చిన హామీ ప్రకారమే ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను అడ్డుకుంటున్నాడని ధ్వజమెత్తారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వర్గీకరణ చట్టబద్ధత ఆగదని స్పష్టం చేశారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో రవి మాట్లాడుతూ మాజీ ఎంపీ నేతకాని వెంకటేష్ మంత్రి దామోదర రాజనర్సింహపై చేసిన ఆరోపణల్లో నిజం లేదన్నారు. వర్గీకరణ చట్టబద్ధతకు సీఎం రేవంత్‌రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే దానిని తట్టుకోలేక మందకృష్ణ నేతకాని కులస్థులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. వర్గీకరణ చట్టబద్ధతపై తెలంగాణవ్యాప్తంగా మాదిగల కృతజ్ఞత యాత్రలు నిర్వహిస్తున్నామని, పది రోజుల పాటు 33 జిల్లా కేంద్రాల్లో యాత్రలు కొనసాగుతాయని తెలిపారు. వర్గీకరణ చట్టబద్ధత బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రోజున మండల, నియోజకవర్గ స్థాయిలో సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ సభలు, సమావేశాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో అంబేడ్కర్ సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు రాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ మీసాల మల్లేష్, ఇన్‌చార్జి డాక్టర్ నర్సింహ మాదిగ, ఎన్‌డీఎస్ఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు బాబురావు, బోయిని ఎల్లేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి మహిళల పక్షపాతి

### టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్



అద్దంకి దయాకర్ దంపతులను సత్కరిస్తున్న నిర్వాహకులు

కవాడిగూడ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం, రాష్ట్రం ప్రగతి సాధిస్తాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళల పక్షపాతి అని టీపీసీసీ అధికారప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మహిళలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గురువారం దోమలగూడలోని ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న అద్దంకి దయాకర్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి క్రీడాపోటీలను ప్రారంభించారు. దయాకర్ మాట్లాడుతూ తెలంగాణ సాధనలో గెజిటెడ్ ఉద్యోగుల పాత్ర మరువలేమన్నారు. లింగ సమానత్వంపై ప్రతి ఇంట్లో అవగాహన ఉండాలని సూచించారు. మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో అద్దంకి దయాకర్ సతీమణి నాగమణి, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్‌రావు, ప్రధానకార్యదర్శి ఎ.సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు బి.శ్యామ్, మహిళా విభాగం చైర్‌పర్సన్ డాక్టర్ దీపారెడ్డి, కన్వీనర్ ఉదయ సుజాత, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాము, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దయాకర్ దంపతులను నిర్వాహకులు సత్కరించారు.

### ఇద్దరిపై కత్తితో దాడిచేసిన

## వ్యక్తి అరెస్టు

ఖైరతాబాద్ మార్చి 6 (ఆంధ్రజ్యోతి): పదేపదే మందలిస్తున్నాడన్న నెపంతో ఉదేశపూర్వకంగా ఇద్దరిపై కత్తితో దాడి చేసిన వ్యక్తిని ఖైరతాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... లకడీకపూల్‌లోని విరాట్ హోటల్‌కు చెందిన పాన్‌షాప్ నిర్వాహకుడు సయ్యద్ అతీక్ హుస్సేన్ సమీపంలోని మయూరి వైన్స్‌లో పనిచేసే నసీమ్ అక్తర్‌ను ఒకేచోట పనిచేయాలని, పదేపదే ఉద్యోగం ఎందుకు మారుతావని తరచూగా మందలించేవాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి ఒక కత్తి తో పాన్‌షాప్‌కు వచ్చిన నసీమ్ అక్తర్‌ను కత్తితో ఎందుకు తిరుగుతున్నావని మరోసారి మందలించడంతో 'నీ కోసమే వచ్చా' అని కత్తితో కుడి భుజంపై గాయపరిచాడు. దాన్ని చూసిన అతీక్ సోదరుడు సయ్యద్ జావెద్ అతడిని వారించాబోగా అతడిపై కూడా దాడిచేశాడు. ఇద్దరినీ స్థానికులు సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు గురువారం సాయంత్రం నసీమ్ అక్తర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇతడు ఉత్తరప్రదేశ్ వారణాసి నివాసి అని కొద్దిరోజులుగా నగరంలో ఉంటూ వైన్స్‌లో పని చేస్తున్నాడని పోలీసులు తెలిపారు.

## ఘనంగా మహిళా దినోత్సవం




మహిళా దినోత్సవంలో పాల్గొన్న బీఎన్ఐ క్యాపిటల్ చాప్టర్

బంజారాహిల్స్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బీఎన్ఐ క్యాపిటల్ చాప్టర్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్గలా హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ డాక్టర్ శ్రీదేవి యాడవల్లి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. పారిశ్రామిక రంగంలో విశేషంగా ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా వ్యాపారులు పాల్గొన్నారు.



వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

## ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

బంజారాహిల్స్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు గురువారం ముగిశాయి. ఉదయం స్వామి వారికి ప్రత్యేక సుప్రభాత సేవ అనంతరం ఉత్సవ మూర్తిని ఊరేగించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న పుష్కరిణిలో చక్రస్నానం చేయించారు. ఈ పుష్కరిణిలో స్నానం చేసేందుకు భక్తులు పోటీ పడ్డారు.

## రేపు 5కే రన్.. పీపుల్స్ ప్లాజా వద్ద ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 8న పీపుల్స్ ప్లాజా వద్ద నిర్వహించే 5కే రన్ సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్ తెలిపారు. శనివారం ఉదయం 6 నుంచి 9 గంటల వరకు పీపుల్స్ ప్లాజా, బుద్ధభవన్, నల్లగుట్ట క్రాస్‌రోడ్స్, నెక్లెస్ రోటరీ, వీవీ స్టాచ్యూ, తెలుగుతల్లి జంక్షన్, సెక్రటేరియట్ నార్త్‌గేట్ పరిసరాల్లో వాహనాల రాకపోకలపై ఆంక్షలుంటాయన్నారు. ఈ రూట్‌లో ప్రయాణించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని కోరారు.

## రహ్మత్ నగర్ కూడలిలో బీజేపీ విజయోత్సవాలు

బోరబండ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించిన సందర్భంగా ఆ పార్టీ నాయకులు రహ్మత్‌నగర్ కూడలిలో గురువారం సంబరాలు చేసుకున్నారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బంగారు ప్రశాంత్, కొలన్ సత్యనారాయణ, ప్రేమ్‌కుమార్, కుంబాల గంగరాజు, దర్శనం నాగేశ్వర్, రాజేష్, డివిజన్ నాయకులు సంజీవ్, శ్రీనివాస్‌రెడ్డి, రాకేష్‌యాదవ్, రామకృష్ణ, విశాల్‌సింగ్, లక్క మహేష్, సౌభాగ్యలక్ష్మి, శైలజ, శ్యామ్, రాబిన్, ప్రశాంత్, షానవాజ్, షేర్ ఆలం, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ప్రమాదానికి కారణమైన ఇద్దరి అరెస్ట్

### 15 రోజుల రిమాండ్ విధించిన కోర్టు

హైదరాబాద్ సిటీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వేగంగా బైక్‌ను నడిపి పాదచారుడిని ఢీ కొట్టిన కేసులో ఇద్దరు నిందితులకు న్యాయస్థానం 15 రోజులు రిమాండ్ విధించింది. లాలూప్రసాద్((25), పవన్‌కుమార్(25) స్నేహితులు. వీరిద్దరూ ఈనెల 4న మద్యం తాగి వాహనంపై పంజాగుట్ట ప్రాంతంలో వెళుతున్నారు. మద్యం మత్తులో వేగంగా నడిపి రోడ్డు దాటుతున్న లింగయ్య (51)అనే వ్యక్తిని ఢీకొట్టారు. మద్యం మత్తులో వాహనం నడపడం, మద్యం మత్తులో ఉన్న వ్యక్తికి వాహనం ఇవ్వడం నేరాలపై ఇద్దరిని అరెస్ట్ చేసిన పంజాగుట్ట పోలీసులు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 15 రోజుల రిమాండ్ విధించారు.

## డబ్బు తీసుకొని ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేస్తానని మోసం

బంజారాహిల్స్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేస్తానని నమ్మించి నగదుతో ఉడాయించాడో వ్యక్తి. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 13 శ్రీరాంనగర్‌కు చెందిన చందన్ కుమార్ గుప్తా ఓ కంపెనీలో డెలివరీ బాయ్. ఈనెల 5న ఎమ్మెల్యే కాలనీలో డెలివరీ ఇవ్వడానికి వెళ్లాడు. తిరిగి వస్తున్న సమయంలో ఓ వ్యక్తి అడ్డుకొని తనకు డబ్బు అవసరం ఉందని నగదిస్తే ఆన్‌లైన్‌లో డబ్బు డ్రాచేసి ఇస్తానని చెప్పాడు. ఈ మేరకు చందన్ తన పర్సు తీయగా అందులో ఉన్న మొత్తం ఇవ్వాలని కోరాడు. రూ.12,500 తీసుకొని డబ్బు ఆన్‌లైన్ వేస్తానని చందన్ తన వాహనంపై కొద్ది దూరం తీసుకెళ్లాడు. అనంతరం సిగ్నల్ పనిచేయడం లేదని మాటల్లో పెట్టి అక్కడి నుంచి ఉడాయించాడు. ఈ మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తి సెల్‌ఫోన్ స్నాచింగ్

బంజారాహిల్స్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తులు ఓ వ్యక్తి చేతిలో నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పారిపోయాడు. బిహార్‌కు చెందిన సాగర్‌కుమార్‌చౌదరి బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 10 గౌరీశంకర్‌కాలనీలో నివాసముంటున్నాడు. ఈనెల 5న అతను రోడ్డు నెంబరు 12 మీదుగా సెల్‌ఫోన్‌లో మాట్లాడుకుంటూ వెళుతున్నాడు. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు అతని చేతిలో ఉన్న సెల్‌ఫోన్ లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సికింద్రాబాద్ కోర్టులో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేస్తున్న నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

● నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్

**అడ్డగుట్ట, మార్చి 6 (ఆంధ్రజ్యోతి):** సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైన ఉందని నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ అన్నారు. సికింద్రాబాద్ సివిల్ కోర్టులోని మొదటి అంతస్థులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను లా చదువుకున్నానని, అవకాశం వస్తే ఐపీఎస్‌లో చేరాల్సి వచ్చిందన్నారు. ఏది ఏమైనా అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని న్యాయవృత్తి గౌరవమైన వృత్తి అన్నారు. సికింద్రాబాద్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వసంత్ కుమార్ మాట్లాడుతూ సికింద్రాబాద్ కోర్టులో గతంలో ఇరవై మంది మహిళా న్యాయవాదులు ఉండేవారని, ప్రస్తుతం వందకు పైగా మహిళలు న్యాయవృత్తిలో ఉన్నారన్నారు. సికింద్రాబాద్ కోర్టులో మహిళా న్యాయవాదులు క్రమంగా పెరగడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ సివిల్ కోర్టు జడ్జిలు శ్రీవాణి, వీరయ్య, సరిత, సీనియర్ న్యాయవాది పుష్ప, దీరజ్, విశ్వజననీ, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.



ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన బస్ షెల్టర్

## ఉపయోగంలోకి బోరబండ బస్ షెల్టరు

**ఒకవైపు దుకాణం - మరొకవైపు ప్రయాణికులకు సౌకర్యం**

**బోరబండ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి):** బోరబండ బస్టాపులో నిర్మించిన షెల్టరు ఐదేళ్ల తర్వాత ఎట్టకేలకు ఉపయోగంలోకి వచ్చింది. ఈ బస్టాపులో నిత్యం వేలాది మంది ఎండకు ఎండుతూ, వానలకు తడుస్తూ అవస్థ పడేవారు. ఆర్టీసీ అధికారుల విజ్ఞప్తి మేరకు జీహెచ్‌ఎంసీ సూచనల ప్రకారం యానియాడ్స్ అనే సంస్థ బోరబండ బస్టాపులో ఐదేళ్ల క్రితం ఏసీ షెల్టరును నిర్మించింది. అప్పటి నుంచి 'ఆకారపుష్టి-నైవేద్య నష్టి' అన్నట్లు ఈ షెల్టరు నిరుపయోగంగా ఉండేది. హఠాత్తుగా ఏం జరిగిందో కానీ రెండురోజుల క్రితం షెల్టర్‌కు ఒకవైపు షట్టర్ ఏర్పాటుచేసి దుకాణానికి అనువుగా మార్చారు. స్థానికుడైన ఎల్.వెంకటేష్ అనేవ్యక్తి టీ-బిస్కెట్, తాగునీరు, శీతల పానీయాలు విక్రయించే దుకాణం పెట్టుకున్నాడు. షెల్టర్‌కు రెండోవైపు ప్రయాణికులు బస్సులకోసం వేచిఉండేందుకు అనువుగా మార్చారు. దుకాణాన్ని నడిపే వ్యక్తి షెల్టరు నిర్వహణ బాధ్యతను చూసుకోవలసి ఉంటుందని ఆర్టీసీ కూకట్‌పల్లి డిపోఫోర్మెన్ సీతారాం తెలిపారు. ఇన్నాళ్లు షెల్టర్ నిర్వహణ బాధ్యత చేపట్టేవారు ముందుకు రాకపోవడంతో ఉపయోగించలేదని చెప్పారు. షెల్టర్ నిర్మించిన యానియాడ్స్ సంస్థకు దుకాణం ఏర్పాటుచేసే వెసులుబాటు ఉందని, అంతా నిబంధనల మేరకే జరిగిందని ఆయన వెల్లడించారు. షెల్టర్ తాళాలను రోజూ ఉదయం తెరవడం, శుభ్రం చేయడంతో పాటు రాత్రి వేళలో తాళాలు వేసే బాధ్యతను తనకు అప్పగించారని దుకాణదారుడు చెప్పారు. దుకాణ నిర్వహణకు సంబంధించి యానియాడ్స్ సంస్థ నుంచి తనకు అనుమతి లభించిందని ఆయన తెలిపారు.



బోరబండ బస్టాపు షెల్టర్‌లో ఏర్పాటు చేసిన దుకాణాన్ని సందర్శించిన కూకట్‌పల్లి డిపో ఫోర్మన్ సీతారాం

## శతాధిక వృద్ధురాలు మృతి

**శకుంతలాదేవికి నివాళులర్పించిన ఎమ్మెల్యే తలసాని**

**బంజారాహిల్స్ మార్చి 6 (ఆంధ్రజ్యోతి):** వ్యాపార వేత్త, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కొత్తపల్లి మధుసుదన్‌రావు మాతృమూర్తి, శతాధిక వృద్ధురాలు శకుంతలాదేవి(100)గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అమీర్‌పేట రిలయన్స్ వీధిలోని వీరి నివాసానికి వెళ్లి శకుంతలాదేవి పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొత్తపల్లి మధుసుదన్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, గోపిలాల్ చౌహాన్, కూతురు నర్సింహ, కుల్వంత్ సింగ్, టిల్లుబాయ్, కట్టా బలరాం తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

## వృద్ధురాలి అదృశ్యం

**బౌద్ధనగర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి):** ఇంట్లో పడుకున్న ఓ వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం... ఈస్ట్ పార్శీగుట్టలో తాళ్ల రామేశ్వరరావు తన భార్య పిల్లలతో పాటు తల్లి టి.లక్ష్మీబాయి(68)తో కలిసి నివాసముంటున్నారు. బుధవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో రామేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి పడుకున్నారు. అర్ధరాత్రి 12:30 నిమిషాలకు నిద్ర లేచిన రామేశ్వరరావుకు తన తల్లి లక్ష్మీబాయి కనిపించలేదు. చుట్టు పక్కల తల్లి కోసం వెతికినా ఫలితం లేదు. దీంతో కుమారుడు తన తల్లి కనిపించటంలేదని గురువారం మధ్యాహ్నం వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సంవత్సరం క్రితం తన తల్లి బైక్‌పై నుంచి కిందపడి తలకు గాయమైందని, అప్పటి నుంచి మానసిక పరిస్థితి బాగోలేదని, ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నామని కుమారుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.



లక్ష్మీబాయి

## పార్కు వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మారేడుపల్లి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి):** కంటోన్మెంట్ పార్కు వద్ద ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మారేడుపల్లి కంటోన్మెంట్ పార్కు వద్ద గురువారం గుర్తు తెలియని 55 ఏళ్ల వృద్ధుడు మెట్రో పిల్లర్ 921 వద్ద చనిపోయి ఉన్నాడని సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిస్తే వెంటనే మారేడుపల్లి పోలీసులకు సమా చారం ఇవ్వాలని పోలీసులు కోరారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





### పార్కును బాగు చేయాలి

మారేడుపల్లి నెహ్రూనగర్ చిల్డ్రన్స్ పార్క్ నిరుపయోగముగా మారిందని జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశాం. చిల్డ్రన్స్ పార్క్ పక్కనే దంగల్ భవనం ఏర్పాటుకు తీసుకువచ్చిన మెటీరియల్‌ను పార్కులో వేశారు. దీంతో నాలుగు సంవత్సరాలుగా అధ్వానంగా మారిపోయింది. సమస్యను జీహెచ్‌ఎంసీ అధికారులు దృష్టికి స్థానికులు తీసుకువెళ్లిన సమయంలో వారు స్పందిస్తూ వెంటనే చిల్డ్రన్స్ పార్క్‌లో సకల వసతులు కల్పిస్తూ అభివృద్ధి చేస్తామని జీహెచ్‌ఎంసీ అధికారులు హామీ ఇచ్చారు.

**- హనుమంతరావు యాదవ్, అధ్యక్షుడు, మారేడుపల్లి నెహ్రూ నగర్ పార్క్ డెవలప్‌మెంట్ కమిటీ**

## నిరుపయోగంగా నెహ్రూనగర్ చిల్డ్రన్స్ పార్క్

**మారేడుపల్లి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి):** మోండా డివిజన్ పరిధిలోని వెస్ట్ మారేడుపల్లి నెహ్రూ నగర్ చిల్డ్రన్స్ పార్క్‌ను ఏర్పాటు చేసిన కొద్ది రోజులకే నిరుపయోగంగా మారిపోయింది. విశాలమైన స్థలములో చిన్నారులు ఆడుకునేందుకు ఆట పరికరాలను ఏర్పాటు చేశారు. కొద్ది రోజుల పాటు చిల్డ్రన్స్ పార్కు నిర్వహణ బాధ్యలు తీసుకున్న జీహెచ్‌ఎంసీ అధికారులు తరువాత అశ్రద్ధతో వదిలివేయడంతో నిరుపయోగంగా మారింది. చిల్డ్రన్స్ పార్క్ ఆనుకొని ఉన్న క్రీడా మైదానంలో వాలీబాల్, కరాటే, బాక్సింగ్, త్రో బాల్ ఇలా అనేక క్రీడారంగానికి చెందిన విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతుంటారు. అలాగే జీహెచ్‌ఎంసీ నెహ్రూనగర్ పార్క్‌కు వేలాది మంది సందర్శకులు ఆదయం సాయంత్రం వేళల్లో కుటుంబాలతో వస్తుంటారు. చిల్డ్రన్స్ పార్క్‌లో చిన్నారులు ఆడుకునేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరికరాలు నిర్వహణ లేక తుప్పుపట్టి పోతున్నాయి. పార్క్‌లో పిచ్చి మొక్కలు, ఎండిన మొక్కలు, చెత్త చెదారంతో పార్కు దర్శనమిస్తుంది. అలాగే మూత్ర విసర్జన చేసేవారికి, మద్యం సేవించే వారికి అడ్డాగా మారిపోయింది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని వెంటనే పార్క్‌లో అవసరమైన వాకింగ్ ట్రాక్‌తో పాటు పచ్చని గ్రీనరీ, పూల మొక్కలు సారవంతమైన నేలతో పార్కును ఆధునీకరించవలసిన అవసరం ఉందని మారేడుపల్లి నివాసులు అధికారులను కోరుచున్నారు. సమ్మర్ సాయంకాలంలో చిన్నారులకు చిల్డ్రన్స్ పార్కుల ఆవశ్యకత ఎంతో ఉందని స్థానికులు కోరుతున్నారు.

## ఉపాధ్యాయులకు ముగిసిన శిక్షణ

**రాంగోపాల్‌పేట్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలో నియమించబడిన స్కూల్ అసిస్టెంట్ (తెలుగు, సాంఘిక శాస్త్రం) లకు బన్సీలాల్‌పేట్‌లోని గుండా ఈశ్వరయ్య స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు సాగిన ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. మొదటి రోజు సికింద్రాబాద్ జోన్ డిప్యూటీ ఈఓ శ్రీధర్ శిక్షణను ప్రారంభించగా చివరి రోజు జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ ఉమాదేవి పాల్గొనగా, చివరి రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్నమాల నూతన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ వృత్తిలో ఆదర్శవంతంగా ఎలా ఉండాలో, నిబద్ధతతో ఎలా పని చేయాలో, విద్యార్థులకు విద్యాబోధనలోని మెళకువళను వంటి పలు అంశాలలో అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న ఎఫ్‌ఎల్‌ఎన్ (ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరిసీ) బోధనా పద్ధతులు, సృజనాత్మకంగా గుణాత్మకంగా విద్యను అందించాలనే విషయాలను విద్యార్థుల మెదళ్లలో నాటుకుపోయేలా బోధనను అందించే మెళకువలను వారికి అందించారు. అనంతరం ఎంవీ ఫౌండేషన్‌కు చెందిన వెంకట్ రెడ్డి ఉపాధ్యాయులను ఉద్దేశించి విద్యార్థులతో మెలగవలసిన తీరును గురించి వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సికింద్రాబాద్, ముషీరాబాద్, నాంపల్లి, సైదాబాద్, బండ్లగుడ, మారేడుపల్లి, బహదూర్‌పురా, తిరుమలగిరి మండలాలకు చెందిన పలువురు స్కూల్ అసిస్టెంట్‌లు పాల్గొనగా శ్రీనాథ శర్మ, బాలరాజు, లక్ష్మీపతి, హిరణ్య, నర్సింగరావు, జయసుధ, విజయ్‌కుమార్‌లు నూతన ఉపాధ్యాయులకు పలు అంశాలలో సూచనలు సలహాలు ఇస్తూ రెసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు.



ఇండెక్షన్ శిక్షణలో పాల్గొన్న రిసోర్స్ పర్సన్స్

## వర్గీకరణ చట్టబద్ధతను అడ్డుకుంటున్న మంద కృష్ణ

● ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి

**బర్కత్‌పుర, మార్చి 6 (ఆంధ్రజ్యోతి):** నేతకానీల భుజంపై తుపాకీ పెట్టి మాదిగలను మందకృష్ణ మాదిగ కాలుస్తున్నాడని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి ఆరోపించారు. బీజేపీకి ఇచ్చిన హామీ ప్రకారమే ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను అడ్డుకుంటున్నాడని ధ్వజమెత్తారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వర్గీకరణ చట్టబద్ధత ఆగదని స్పష్టం చేశారు.

గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రవి మాట్లాడుతూ మాజీ ఎంపీ నేతకాని వెంకటేష్ మంత్రి దామోదర రాజనర్సింహపై చేసిన ఆరోపణల్లో నిజం లేదన్నారు. వర్గీకరణ చట్టబద్ధతకు సీఎం రేవంత్‌రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే దానిని తట్టుకోలేక మందకృష్ణ నేతకాని కులస్థులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. వర్గీకరణ చట్టబద్ధతపై తెలంగాణవ్యాప్తంగా మాదిగల కృతజ్ఞత యాత్రలు నిర్వహిస్తున్నామని, పది రోజుల పాటు 33 జిల్లా కేంద్రాల్లో యాత్రలు కొనసాగుతాయని తెలిపారు.

వర్గీకరణ చట్టబద్ధత బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రోజున మండల, నియోజకవర్గ స్థాయిలో సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ సభలు, సమావేశాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో అంబేడ్కర్ సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు రాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ మీసాల మల్లేష్, ఇన్‌చార్జి డాక్టర్ నర్సింహ మాదిగ, ఎన్‌డీఎస్‌ఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు బాబురావు, బోయిని ఎల్లేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

## రోగి లేకుండానే సైరన్!

- కుక్కలు, రక్త నమూనాలను తరలించేందుకూ అంబులెన్స్‌ల మోత
- ట్రాఫిక్ నిబంధనలను పాటించిన డ్రైవర్లు
- పశ్చిమ మండలంలో స్పెషల్ డ్రైవ్‌తో వెలుగులోకి వాస్తవాలు

"ఉదయం ఆఫీసు, కళాశాలల సమయం కావడంతో జూబ్లీహిల్స్ చెక్‌పోస్టులో వాహనాల రద్దీ తీవ్రంగా ఉంది. ఇంతలో బంజారాహిల్స్ నుంచి మాదాపూర్ వైపు వెళుతున్న ఓ అంబులెన్స్ సైరన్ మోగిస్తూ చెక్‌పోస్టుకు చేరుకుంది. వాహనాలు కిక్కిరిసి పోయి ఉన్నప్పటికీ ట్రాఫిక్ పోలీసులు అంబులెన్స్‌కు దారిచ్చేలా చేశారు. అయితే అంబులెన్స్‌లో డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ కనిపించాడు. అనుమానం వచ్చి అంబులెన్స్ ఆపి చూడగా అసలు అందులో రోగులు ఎవరూ లేరు. కనీసం అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి కోసమూ వెళ్లడం లేదు. డ్రైవర్ తన వ్యక్తిగత పనినిమిత్తం సైరన్ వేసి నడుపుతున్నట్టు తేలింది. వెంటనే పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి హెచ్చరించి, వదిలేశారు."

*"పంజాగుట్ట చౌరస్తాలో ట్రాఫిక్ ఎక్కువగా ఉన సమయం అది. ఓ ప్రైవేటు సంస్థకు చెందిన అంబులెన్స్ ఆ దారిలో వచ్చింది. పోలీసులు ఆపి పరిశీలించగా అంబులెన్స్‌లో శునకాలు కనిపించాయి. డ్రైవర్‌ను ప్రశ్నించగా హిమాయత్‌నగర్ కుక్కల ఆస్పత్రి నుంచి శునకాలను కుటుంబ నియంత్రణ నిమిత్తం మియాపూర్‌కు తీసుకువెళుతున్నట్టు చెప్పారు. ఇందుకోసం సైరన్ వేయాల్సిన అవసరం లేదు కదా అని పోలీసులు ప్రశ్నించగా బిత్తర మొహం పెట్టాడు..."*

**బంజారాహిల్స్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి):** అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులను ఆస్పత్రికి చేరవేసేందుకు అంబులెన్స్‌లు సైరన్‌లు ఉపయోగిస్తుంటాయి. ఈ సైరన్ వినగానే వాహనచోదకులు సైతం మానవతా దృక్పథంతో అంబులెన్స్‌లకు దారిస్తుంటారు. కానీ కొంత మంది అంబులెన్స్ యజమానులు, డ్రైవర్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. అంబులెన్స్‌లో రోగి లేకున్నా సరే సైరన్ వేసుకొని తమ స్వప్రయోజనాల కోసం ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకునేందుకు ట్రాఫిక్ పోలీసులు సమాయత్తమయ్యారు. సీపీ సీవీ ఆనంద్ నేతృత్వంలో స్పెషల్ డ్రైవ్‌లు చేపడుతున్నారు. ముఖ్యంగా నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై కేసులు పెట్టే దిశగా అడుగులు వేస్తున్నారు.



అంబులెన్స్‌ను తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

### ట్రాఫిక్ ఉన్నా వారికి పట్టదు..

నగరంలో జూబ్లీహిల్స్, పంజాగుట్ట, కేబీఆర్ పార్కు చౌరస్తాల్లో నిత్యం ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉంటుంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో వాహనదారులు గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రయాన పడాల్సిన పరిస్థితి ఉంటుంది. అయితే ఇలాంటి సమయాల్లో కూడా అంబులెన్స్ డ్రైవర్‌లు సైరన్‌లు వేసుకొని వెళుతుండటం విస్మయానికి గురిచేసే అంశం. వీరి చర్యల కారణంగా నిజంగా అవసరాల్లో ఉన్నవారు వెళుతున్న అంబులెన్స్‌లు ఇబ్బంది పడే పరిస్థితి ఉత్పన్నమవుతాయని పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంత ట్రాఫిక్ సమయంలోనూ అంబులెన్స్ కోసం ప్రత్యేకంగా దారివ్వడం అవసరమైతే సిగ్నల్స్ కూడా ఆపేయడం వంటి వాటిని పోలీసులు అమలు చేస్తుంటారు. రద్దీ సమయంలో ఒక్కసారి అంబులెన్స్‌కు దారిస్తే దాని ప్రభావం జంక్షన్‌ల మీద కొన్ని నిమిషాల కొద్ది ఉంటుంది. ఈ ఇబ్బందులను అధిగమించేందుకు ట్రాఫిక్ పోలీసులు అధిక సమయం శ్రమించాల్సిన పరిస్థితి నెలకొంటుంది. అయితే కొంతమంది అంబులెన్స్ డ్రైవర్‌లు ఇష్టం వచ్చినట్టు సైరన్‌లు వేసుకొని వెళుతున్నట్టు గతంలో అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ నిజంగా అవసరాల్లో ఉండే వారికి ఇబ్బంది ఏర్పడే ప్రమాదం ఉందని పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించారు. కానీ పరిస్థితి చేయి దాటిపోతుండటంతో పశ్చిమ మండలం పోలీసులు అంబులెన్స్‌లపై దృష్టి సారించడంతో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

### చిన్న వాటికే సైరన్లు..

అత్యవసర పరిస్థితులు లేకున్నా సైరన్ వేసి అంబులెన్స్‌లు నడపటం డ్రైవర్లు అలవాటుగా మార్చుకున్నారు. యజమానులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. నగరంలోని చాలా ప్రైవేటు ఆస్పత్రులకు ఓ సంస్థ అంబులెన్స్ సేవలను అందిస్తుంది. అయితే ఈ వాహనాలను నడిపే డ్రైవర్లు ఇష్టానుసారంగా సైరన్ వేసుకొని తిరుగుతున్నట్టు తేలింది. ఓ ఆస్పత్రి నుంచి, రోగుల వద్ద నుంచి రక్త నమూనాలు సేకరించి వాటిని ల్యాబ్‌కు పంపించేందుకు ఓ అంబులెన్స్ డ్రైవర్ సైరన్ వేసుకొని వెళుతుండగా కేబీఆర్ పార్కు వద్ద పోలీసులు గుర్తించారు. రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం అయిన వ్యక్తిని నిమ్స్‌కు తీసుకొచ్చారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పారు. రోగి బంధువులు ప్రైవేటు ఆస్పత్రికి మారుస్తామని చెప్పారు. ఈ రోగిని తరలించేందుకు కూడా డ్రైవర్ సైరన్ వాడటాన్ని పోలీసులు తప్పుపట్టారు. పశ్చిమ మండలం పరిధిలో ఈనెల 2వ తేదీన 76, 3వ తేదీన 62, 4న 54 అంబులెన్స్‌లు పోలీసులకు పట్టుబడ్డాయి. వాటిపై కేసులు నమోదు చేయడంతోపాటు పోలీసులు డ్రైవర్లు, యజమానులకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపిస్తున్నారు.

### నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలే..



ట్రాఫిక్ నిబంధనలను పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నాం. అవసరం లేకున్నా సైరన్‌లతో తిరిగే వాహనాల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. డ్రైవర్‌లు, యాజమాన్యాలతో మాట్లాడి భవిష్యత్‌లో ఇలాంటి తప్పు దొర్లకుండా ఉండేలా హెచ్చరికలు జారీచేస్తున్నాం. చిన్నచిన్న కారణాలతో డ్రైవర్లు సైరన్‌లు మోగిస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. రాంగ్ సైడ్ డ్రైవింగ్‌తో పాటు ఫ్రీ లెఫ్ట్‌కు ఇబ్బంది కలిగించే వారిపై కూడా దృష్టిసారించాం. పశ్చిమ మండలంలో అన్ని జంక్షన్‌లలో స్పెషల్ డ్రైవ్‌లు నిత్యం కొనసాగుతాయి.

**- కట్టా హరిప్రసాద్, పశ్చిమ మండలం ట్రాఫిక్ ఏసీపీ**



భావనకాలనీలో జరిగిన సంబురాలలో పాల్గొన్న బానుక నర్మద మల్లికార్జున్ కుటుంబ సభ్యులు, అభిమానులు

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలిగా బానుక నర్మద

**బోయిన్‌పల్లి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు మొట్టమొదటి మహిళా నామినేటెడ్ సభ్యురాలిగా బానుక నర్మదను నియమిస్తూ రక్షణశాఖ గురువారం గెజిట్ విడుదల చేసింది. దీంతో 6వ వార్డులోని భావనకాలనీలోలని ఆమె ఇంటి వద్ద పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఆమె నివాసం వద్దకు చేరుకుని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆమె ఇంటివద్ద పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో 6వ వార్డు అధ్యక్షుడు ప్రతీక్ జైన్, నాయకులు పిట్ల నగేష్, వెంకటాచారి, రాకేష్, భాస్కర్, భానుక శ్రావణ్ కుమార్, భానుక శిరీష, భానుక మౌనిక తదితరులు పాల్గొన్నారు.



లఘు చిత్రాలను వీక్షిస్తున్న అడ్డగుట్ట మహిళలు

## అడ్డగుట్ట బస్తీలో లఘు చిత్రాల ప్రదర్శన

**అడ్డగుట్ట, మార్చి 6 (ఆంధ్రజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ బుధవారం రాత్రి అడ్డగుట్టలోని పలు బస్తీలో లఘు చిత్రాలను పదర్శించారు. పెద్ద సంఖ్యలో మహిళలు వీక్షించారు. మహిళల భద్రత, ఉమెన్ ఎమ్‌పవర్‌మెంట్, క్వాలిటీ, వంటి ముఖ్యమైన సందేశాలను లఘు చిత్రాల్లో ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైల్డ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ అధికారిని లక్ష్మి తేజశ్విని, ప్రముఖ న్యాయవాది సుహాసిని, సంస్థ ఇన్‌చార్జి వందన బర్గర్‌లతో పాటు బస్తీ మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.



పార్టీ కార్యకర్త వసీంని పరామర్శిస్తున్న కార్పొరేటర్ సునీత, కిషోర్‌గౌడ్

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

**చిలకలగూడ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి):** అనారోగ్యంతో బాధ పడుతున్న మెట్టుగూడ బీఆర్ఎస్ నాయకుడు వసీంను కార్పొరేటర్ రాసూరి సునీత, సినీయర్ నాయకుడు తీగుళ్ల కిషోర్ గౌడ్ గురువారం ఆయన నివాసంలో కలిసి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతు కార్యకర్తలకి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. కార్యకర్తలే పార్టీకి అండదండలని వారి సంక్షేమానికి తగు చర్యలు కల్పిస్తామని తెలిపారు.

## కుమారి వేదకు కీర్తిపద్మ పురస్కారం ప్రదానం

**రాంనగర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి):** అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చేనేత కళా వెలుగులు, కవి సమ్మేళనం కార్యక్రమంలో కూచిపూడి నాట్యంలో మాస్టర్ డిగ్రీ చేసిన నాట్య కళాకారిణి కుమారి వేదకు కీర్తిపద్మ పురస్కారం లభించింది. గురువారం అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుమ్మ సత్యనారాయణ, ఎస్.రవికుమార్, జె.బి.రాజు, అమృత్‌కుమార్‌జైన్, రామకృష్ణ చంద్రమౌళి ఆమెకు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు కీర్తిపద్మ పురస్కారం లభించడం ఆనందంగా ఉందన్నారు.